# పదవి విరమణ సందర్భంగా ఓదెల శంకర్ రావు సన్మానించిన మేయర్

## 34 ఏళ్ళ సుదీర్ఘ కాలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ సేవలు
## మేయర్ మహాకాళి స్వామి



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని ఫ్రిబవరి28** నోటిఫైడ్ ఏరియా నుండి మునిసిపల్ కార్పొరేషన్ స్థాయికి ఎదిగిన రామగుండం నగరానికి 34 ఏళ్ళ సుదీర్ఘ కాలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఓదెల శంకర్ రావు ఎనలేని సేవలందించారని మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఓదెల శంకర్ రావు పదవీ విరమణ పురస్కరించుకొని కార్యాలయంలో శనివారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తన సుదీర్ఘ సేవా కాలంలో ఎలాంటి ఆరో పణలకుతావు లేకుండా విధులు నిర్వర్తించారని,ఆర్థిక సంవత్సరం ఆఖరు నెల మార్చిలో ఆస్తి పన్ను లక్ష్యం సాధించేందుకు నగర పాలక సంస్థకు ఆయన సేవలు ఇంకా అవసరం ఉన్నందున అభ్యంతరం లేకపోతే యధాత థంగా మరో రెండు నెలలు ఆయన సేవలందించాలని కోరారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్ శంకర్ నాయక్, డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామన్, సూపరింటెం డెంట్ పబ్బాల శ్రీనివాస్ ,నగర పాలక సంస్థ అధికారులు యావత్ సిబ్బంది ఆయన సేవలను ప్రశంసిస్తూ ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. ప్రభుత్వ వాహనంలో కార్యాలయం నుండి సాగనంపి ఘనంగా వీడ్కోలు పలికారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఖర్జూర పండ్లు పంపిణీ





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజక వర్గంలోని కడ్తల్ మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో పట్టణంలోని ముస్లిం కుటుంబ సభ్యులకు ఖర్జూర పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రఘు, లింగం,తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి నీ దర్శించుకున్న విజిత రెడ్డి దంపతులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊరుకొండ మండలం ఊరుకొండ పేట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారురాలు కల్వకుర్తి మాజీ మార్కెట్ చైర్మన్ డాక్టర్ విజితా రెడ్డి ఆనంద్ రెడ్డి దంపతులు ఈ సందర్భంగా వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఘనంగా శాల్వాతో సత్కరించారు.

## ఏవిఆర్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాలు




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** మండల కేంద్రంలో ఏవిఆర్ గ్లోబల్ స్కూల్లో శనివారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాలు నిర్వహించారు. విద్యార్థి విద్యార్థినులు ఉపన్యాసాలు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు గౌడ్ పాఠశాల యజమాన్యం మాట్లాడుతూ సర్ సివి రామన్ 1928 ఫిబ్రవరి 28 లో రామన్ ఎఫెక్ట్ అనే కాంతిని ఆవిష్కరించారని అన్నారు.దీనిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు సర్ సివి రామన్ 400 పరిశోధన పత్రాలు 8 గ్రంథాలు రాశారని 1929లో నైట్ వుడ్ 1954లో భారతరత్న ఐఐఎస్ సి స్థాపకుడు సైన్స్ మతం అని ప్రకటించారని అన్నారు.అందుకే ప్రతి పాఠశాలలో విద్యార్థులకు లైవ్ ప్రయోగాలు ప్రదర్శనలు క్విజ్ లు సెమినార్ వంటి పోటీలను పాఠశాలల్లో జరుపుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు రాలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేతా

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్, నాలా పురం శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలశీ చెన్నారం గ్రామ పంచాయతీ లోని మాజీ వార్డ్ సభ్యులు నేనావత్ బాజా పెద్ద కుమారుడు నేనావత్ శివ తన నివాసంలో 4 గంటలకు ఫ్యాన్ కి ఉరి వేసుకొని మరణించడం జరిగింది. ఈ విషయం గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్,వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 5000 వేల రూపాయలు ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి 5000 వేల రూపాయలు మరియు మాజీ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి గారు 5000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, చుక్కాపూర్ ఉప సర్పంచ్ లక్నమోని శ్రీను, నరసింహ, వార్డ్ సభ్యులు మల్లేష్, ఆమనగల్ మార్కెట్ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, నాయకులు రమేష్ నాయక్, చందు నాయక్ చంద్యా నాయక్ ,మల్యాల నాయక్, శ్రీను నాయక్, పాండు, సురేష్,శ్రీను, తదితరులు నివాళులర్పించారు

# హైమాక్స్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**ఆమనగల్ మున్సిపాల్టీ పరిధిలోని 12 మరియు 13 వార్డులలో ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్లను మున్సిపాల్టీ చైర్మన్ పత్య నాయక్,మరియు స్థానిక కాన్సిలర్ లతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విధులలో వెలుగు ద్వారా రక్షణ పెరుగుతుంది అని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తుంది అని ఆయన అన్నారు మున్సిపాలిటీ నీ అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్త అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, గూడూరు భాస్కర్ రెడ్డి,మున్సిపాల్టీ వైస్ చైర్మన్,గీత కాంగ్రెస్ పార్టీ నాయకులు, యాట నరసింహ గుర్రం కేశవులు కృష్ణ నాయక్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# నేడు కల్వకుర్తి మున్సిపాల్టీ పరిధిలో విద్యుత్ అంతరాయం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నేడు కల్వకుర్తి పట్టణంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఐ పి డి ఎస్ ఉపకేంద్రం ద్వారా సరఫరా అయ్యే కన్యకా పరమేశ్వరి, తిలక్ నగర్, జెపి నగర్ మరియు రాంనగర్ తండా ఫీడర్లకు విద్యుత్ అంతరాయం ఉంటుందనీ స్థానిక ప్రజలు గమనించగలరని విద్యుత్ ఏఈ శ్రీను తెలిపారు.వీటితో పాటు ఈ ఫీడర్ల ద్వారా సరఫరా అయ్యే తిలక్ నగర్, విద్యానగర్, కళ్యాణ్ నగర్, గాంధీనగర్, సిల్వర్ జూబ్లీ క్లబ్, బొక్కల కుంట, శివాలయం రోడ్డు, ఎల్లికల్ రోడ్డు, వాసవి నగర్, తిమ్మరాజు పల్లి, జెపి నగర్, భగత్ సింగ్ తండా, రామనగర్ తండా ప్రాంతాలకు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా అంతరాయం ఉంటుందనీ అన్నారు.విద్యుత్ వినియోగ దారులు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పది విద్యార్థులకు వీడుకోలు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మహమ్మదాబాద్ మండల పరిధి లోని ఏటీఆర్ హై స్కూల్ లో 10 వ తరగతి చదువుతున్న 11 వ బ్యాచ్ విద్యార్థులకు ఘనంగా వీడుకోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాది శ్రీ బెక్కం జనార్ధన్ ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్ జి,ప్రముఖ వక్త వాగ్దేవి కాలేజ్ కరెస్పాండంట్ వెంకటరెడ్డి నాగేందర్ రెడ్డి డాక్టర్ మీనాక్షి హాజరయ్యారు. అతిథులు మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థి జీవితం లో ముఖ్యమైన మెట్టు అని,జీవిత గమ్యం నిర్ధారించే ముఖ్యమైన తరగతి అని తెలిపారు.కావున ప్రతి విద్యార్థి పరీక్షలో ఉత్తమ పలితాలు సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ అంజి రెడ్డి మాట్లాడుతూ నా పాఠశాల నుండి వందకు పైగ డాక్టర్స్ ,ఇంజనీర్స్ కావడమే లక్షమని లెలిపారు.ఇప్పటికే 20 మందికి పైగ డాక్టర్ లు ఇంజనీర్లు తయారయ్యారని తెలిపారు. ఈ సారి 10 జీపీఏ పాయింట్స్ సాధించే ఒక్కొక విద్యార్థికి పదివేల చొప్పున నగదు బహుమతి ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొమ్మిదవ పదవ తరగతి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో ట్రస్మా సభ్యులు మల్లికార్జున్ అంబాజీ రాములు మోనచంద్ రాఘవేందర్,దేవేందర్, సురేష్ ప్రముఖ మేజిషియన్ రామకృష్ణ పాఠశాల ఉపాధ్యాయ బృదం జయరాజ్, జిజిరాణి బాలరాజ్, విజయ్ కుమార్ మహేష్ అరుణ్ లావణ్య ప్రతిభ ఉషారాణి అనిత లక్ష్మి సభా మహేందర్ నఫీసా శివకుమార్ మైమూడ్ అజాస్ అన్వర్ కేశవులు పుష్పలత,మాధవి,సరిత పాల్గొన్నారు.

## లక్ష్మీ నగర్ లో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని28** నాణ్యత తో పనులు సకాలంలో పనులు పూర్తి చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 100 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న పనుల్లో భాగంగా లక్ష్మీ నగర్ లో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రద్దీ దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన మార్చి లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పని పూర్తయ్యేంత వరకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ ఇ ఇ పి.వి.రామన్ ఎ ఇ చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## జిఎంకు వినతి పత్రం ఇచ్చిన కార్పొరేటర్




**అగ్ని ధార: గోదావరిఖని టౌన్ ఫిబ్రవరి 28** గోదావరిఖని పట్టణంలోని వీర్లపల్లి, లక్ష్మీపురం,ఎల్కలపల్లి గ్రామానికి అభివృద్ధి దిశగా దత్తత తీసుకొని, ప్రథమ స్థానం ఇవ్వాలంటూ ఆర్ ఎఫ్ సి ఎల్ జిఎం మనోహర్ కు స్థానిక కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ లు శనివారం వినతి పత్రం ఇచ్చారు. ప్రభావిత గ్రామాలను అభివృద్ధి దిశగా పలు కార్యక్రమాలు చేపట్టాలని, స్థానిక ప్రజలకు పలు సౌకర్యాలు కల్పించాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. వారి వెంట హెచ్ ఆర్ సీనియర్ అధికారులు సోమనాథ్, వెంకటరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండ పల్లి మండలం లోని గడ్డమీద తండా గ్రామపంచాయతీ,మరియు ఆర్లకుంట తండాలో బాణావత్ సర్పంచ్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తండా ప్రజలు పాల్గొని పెద్ద ఎత్తున పాల్గొని సద్వినియోగం చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో, గడ్డమీద తండా గ్రామపంచాయతీ సర్పంచ్ బాణావత్ సరోజా, భీమ్లాల్, ఉప సర్పంచ్ శాంతి, మరియు వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించడం జరిగింది. ముఖ్య వక్త వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజేత వెంకట్ రెడ్డి జాతీయ సైన్స్ దినోత్సవం మరియు విద్యార్థుల కెరీర్ గైడెన్స్ గురించి చాలా చక్కగా అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు పాఠశాల దశనుంచే శాస్త్రీయ కోణంలో ఆలోచన చేసే విధానం అలవర్చుకోవాలని చదువులో ఉన్నతంగా రాణించినప్పుడే వ్యక్తిగత జీవితం అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి రుద్రారం జనార్ధన్, గ్రామ సర్పంచ్ ర్యాగారి భగవంతు రెడ్డి, వి.జనార్ధన్, గంట శ్రీనివాస్, మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతయ్య, వార్డ్ నెంబర్స్ చంద్రయ్య సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం మేయర్ మహంకాళి స్వామికి ఘన సన్మానం



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్గా బాధ్యతలు చేపట్టిన మేయర్ మహంకాళి స్వామిని తెలంగాణ రాష్ట్ర ఐఎన్టీయూసీ కార్యదర్శి పూసాల తిరుపతి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మేయర్గా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నగర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రామగుండం నగర అభివృద్ధిలో మేయర్ మహంకాళి స్వామి నాయకత్వం కీలకంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ నగర ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

